● న్యూసుప్రింటు కారణంగా 'రచన'లు ఎక్కువ కాలం దాచుట కష్టమైనందున, పోటీ కథలు మాత్రమే కాక ఇతర మంచి కథలతో కథా సంపుటాల ప్రచురణ గురించి ఆలోచించగలరు.

**- బి. వెంకటేశ్వరరావు** *(సికింద్రాబాద్)*

*(మీ ఆలోచన మంచిదే! 200 పేజీల పుస్తకం వేయాలంటే రు. 40,000/-కి పైగా ఖర్చవుతుంది. ఆర్థిక వనరులు సమకూర్చే వారుంటే అదేమీ పెద్దపని కాదు - కార్యరూపంలోకి తేవచ్చు!*

*- సం॥)*

● యం. నిర్మలగారి *'నేటి సంక్రాంతి'* కవిత బావుంది. ఆమె కవితలో తేలికపాటి ఆవేదన కనిపించింది. మన సంస్కృతిని కొద్దికొద్దిగా పక్కకు నెట్టేస్తున్నామేమోనని?!....

తేలికగా పాఠకులు హృదయాల్లోకి చొచ్చు కొని పోయేవే హాయిగా చదువుకునే కవితల నిపిస్తాయని నా అభిప్రాయం.

*'నీలిరంగు సీతాకోకచిలుక'* - ఈ చిన్ని కవిత కూడా ఎంతో సున్నితంగా చక్కగా ఉంది. తెలుగు అనువాదం : రామవరపు శాంత సుందరిగారికి అభినందనలు.

దయచేసి నా ఈ సందేహానికి సమాధానం ఇమ్మని కోరిక. మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ఎవరైనా కూర్చి పంపవచ్చునా?! ఏమైనా నియమ నిబంధనలు ఉన్నాయా?! ఉంటే పత్రికాముఖంగా తెలియజేస్తే ఎంతో సంతోషిస్తాము.

**-అల్లంరాజు లక్ష్మి** *(ముంబై)*

*(ఎవరైనా పంపవచ్చు. అనుకూలంగా తోస్తే ప్రచురించగలం - సం॥)*

● హమ్‌లోగ్ జమ్మూమే రహతెహై, ఆప్‌కో యాద్ కరతా రహతాహై.

కితాబ్ బరాబర్ మిల్‌రహాహై. ఆప్‌సే మిల్‌నే తీన్ జనవరి కా దిన్ మే ఆయాథా మైనే. సుబా ఆఠ్ బజే *'రచన'* దఫ్తర్ బంద్‌హై. శాయద్ ఆఠ్ బజ్ ఆప్‌కో పర్సనల్ టైమ్ హోగా (కిసీకోభీ ఏ వక్త *'వ్యక్తిగత్'*హై). ఇసిలియే మై రామయ్య కాంటిన్‌మే ఇడ్లీ సాంబార్ కాఫీ పీకే జమ్మూ వాపస్ చలాగయా. డిడి బనవాకే పైసా భేజ రహాహు ధన్యవాద్.

**- ఏ.జె.రావ్** *(జమ్మూ)*

*(వో డిడి మే బాంక్‌వాలే గల్తీ కియా. ఇస్‌కే వాస్తే డిడి వాపస్ భేజ్‌దియా. అభీతక్ డిడి వాపస్ న ఆయా! - సం॥)*

● చందా ఆలస్యంగా కట్టినా 'రచన' ప్రారంభ సంచిక నుంచి నేను మీ పత్రిక పాఠకురాలిని. ఎన్నో అనర్ఘరత్నాల్లాటి రచనలను అందిస్తూ, మంచి సాహిత్య విలువలున్న పత్రికను అంది స్తున్న మీకు సహకరిస్తున్న ఎందరో ఉత్తమాభిరుచులున్న మీ పత్రికా ప్రచురణ బృందానికి అనేక కృతజ్ఞతలు.

**- ఎన్. స్వరాజ్యం** *(రామతీర్థం)*

# ఉత్తర రచన



● మీ డిసెంబరు 2001 *'రచన'*లో కథలు చాలా బాగున్నవి. మేము చికాగో, ఇల్లినాయి నించి, ఒవర్లాండ్ పార్కు, కాన్సాస్ మారాము, మా వారి ఉద్యోగ రీత్యా. మాతో పాటు మీ డిసెంబరు *'రచన'* కూడా మమ్మల్ని వెతుకుతూ వదిలిపెట్టకుండా మధ్యలో రెండు ఎడ్రసులు కూడా దాటి, మా కొత్త ఇంటికి వచ్చింది! చాలా ముచ్చట వేసింది!

**- ద్రోణంరాజు ఎస్. అనసూయ** *(అమెరికా)*

● *'యోధుడు'* కవితకు బొమ్మవేసిన వారు యెవరో వీలయితే తెలియజేయ ప్రార్థన.

**- మునిసుందరం** *(తిరుపతి)*

*(చిత్రకారుడు 'చంద్ర' -సం॥)*

● 'రచన' జనవరి, ఫిబ్రవరి 2002 రెండు సంచికలూ బాగున్నవి. ముఖచిత్రం సంక్రాంతి (చంద్ర) చాలా బావుంది.

జనవరి సంచికలో 'అత్తారింటికి దారేదీ' కథ; 'యోధుడు' - కవిత (యస్ ముని సుందరం). కాశీభొట్ల వేణుగోపాల్ కథలపై సమీక్ష (తోలేటి జగన్మోహనరావు) బాగున్నవి.

ఫిబ్రవరి సంచికలో కేశవరెడ్డిగారి 'పల్స్ ఆఫ్ రోడ్' కలకాలం దాచుకోవలసిన కథ. ఎప్పుడు చదివినా కొత్త ఆలోచనలు కలిగించే గొప్ప కథ యిది. ఈ కథ ప్రచురంచిన సంపాదకుల అభిరుచికి నా జేజేలు.

ఇంకా ఈ సంచికలో 'ఖాళీ సంచులు', 'చందమామ రావే', 'మేధా విధ్వంసం' కథలు బావున్నాయి. ఒకే సంచికలో ఇన్ని మంచి కథలు అందించిన 'రచన' సాహిత్యాభిమానులకు విలువైనది.

**- రామమోహనరాయ్** *(గుంటూరు)*

● మా *'రచన'* చదువుతున్నంతసేపూ... మీరూ, *మీ తపన, మీ దీక్ష... మా కళ్ల ముందు కదలాడుతూ... ఆనందడోలికల్లో విహరింపజేస్తుంది. తామరతంపరగా వచ్చే నేటి బికినీ మేగజెన్లు, అందులో ప్రత్యక్షమయ్యే 'ఇంకా పుట్టని రచయితలు' అడుగు తీసి అడుగు వెయ్యడానికి వారు పడే ప్రయాస, ఇవన్నీ చూస్తుంటే.... అది తెల్లకాగితాలను నలుపుగా చేసే ప్రక్రియ అని మాత్రమే అనిపించి.... వారి మీద జాలి.. నా మీద నాకు కోపం కలుగుతుంది.*

ఈ గ్రీష్మతాపంలోకూడా మొక్కవోని దీక్షతో.. రాజీలేని పంథాతో 'రచన'ను రచిస్తున్న మీకు ఎలా అభినందనలు తెలుపాలో తెలియడం లేదు. అసలు తెలుగులో *'కథ చచ్చింది'* అన్న *'కంక్లూజన్'*కు వచ్చి... ఇక కథలు చదవలేకపోతామని బెంగపడుతున్న తరుణంలో *'రచన'* ఎడారిలో *'ఒయాసిస్సు'*లా మన భాషలో చెప్పాలంటే *'హైదరాబాద్'*లో *'ఆక్సిజన్'*లా వచ్చి ఒక నెలకు సరిపడా అనుభూతుల్ని పంచుతోంది. (అనుభూతులు శాశ్వతం అయినా,.... ప్రతినెలా *'రచన'* వస్తుంది కాబట్టి... అనుభూతుల్ని నెలనెలా పొందుతూ శాశ్వతంగా ఆనందిస్తాం).

మీ ప్రయత్నానికి, తపస్సుకు జోహార్లు...

రచనాభినందనలతో...

**- డి. విష్ణువర్ధన్‌రాజు** *(హయత్‌నగర్)*

● *'రచన'* - మేథోపాథోరాశిగ ఎదుగుతూ ప్రతి నెలా మొదటివారంలోనే సాక్షాత్కరించడం చాలా సంతోషంగా ఉంది. ఈ *'విడుదల'* వెనుక ఎంత కఠిన నేపథ్యం ఉందో ఊహించ గలం. కథల సమాహారంగా - *'రచన'*- వెలువ డుతున్న అన్ని పత్రికల లోనూ అగ్రగామిగా ఉందనడం - అతిశయోక్తి కాదు. కథల ఎంపికలో మీరు తీసుకుంటున్న శ్రద్ధ నిరుపమానం. మన *'విదేశీ చందాదారులు'* ఆదుకో గలిగితే ఎంత బావుణ్ణు. ఒక *'విజ్ఞాపనపత్రం'* తయారు చేసి తెలిసిన విదేశాంధ్రులకు పంపండి. అంతేగాకుండా *'రచన'* లభించే చోటు ఊరూరా - ఒక సంచికలో ఒక పేజీ, రెండు పేజీలయినా ఫర్వాలేదు-ప్రకటన రూపంలో ఇవ్వండి. ఉన్నచోట *'పత్రికలుండే'* పాఠకులు కొనలేకపోతున్నారేమోనని నా అనుమానం.

నా పరిస్థితీ అదే... హైదరాబాద్‌లో ఎయిర్ పోర్టులో, హిగ్గిన్‌బోథమ్స్‌కు వెళ్ళినప్పుడు తప్ప - ఇంకెక్కడా ఉన్నట్లు దాఖలాల్లేవు. అబిడ్స్‌లో కొన్ని పాతపత్రికలు పొందగలిగాను. కోఠి బుక్‌స్టాల్ (బస్టాపు ఎదురుగా) ఉమెన్స్ కాలేజీ ఎదురు బుక్‌స్టాల్ - ఆబిడ్స్ - స్టేషన్ రోడ్డు బుక్‌షాపు మరిచి పోదగనివి. కొంచెం శ్రద్ధ తీసుకుని డిస్‌ప్లే అయేలా చూడండి. లేదా నెలనెలా డిస్‌ప్లే పేపర్సు దొరికే బుక్ స్టాల్స్ దగ్గర పెట్టండి.

పెద్ద పెద్ద కార్యాలయాల్లోని సాహితీమూర్తులను కలిసి ఒకరి దగ్గర ఈ పుస్తకాలు లభ్యమయ్యే ఏర్పాటు చూడండి. *'కమీషన్'* వీలయినంతవరకు తగ్గి ఉండేలా చూడండి. సాహితీ మిత్రులు - ఈ సేవ చేయగలరు. మార్కెటింగ్‌పై దృష్టి సారించండి.

శుభం భోయాత్.

**- సుపాణి** *(హైదరాబాద్)*

*(డిస్‌ప్లే చేయవచ్చు. కాపీలు అమ్ముకునీ డబ్బు యివ్వని షాపులను ఎంతకని ప్రోత్సహించగలం?! -సం॥)*

● ఫిబ్రవరి సంచికలో *'పరిశ్రమల్లో ప్రతీకార గాథలు'* చదివిన తరువాత ఇది రాస్తున్నాను. ఒక పరిశ్రమల్లోనే కాదు ఈ *'దెబ్బకు దెబ్బ'* జాడ్యం అన్ని రంగాల్లో ఉంది. ఒకప్పుడు వరంగల్లులో జరిగిన సంఘటన రాస్తున్నాను. ఒక సినిమా హాలు

వాళ్ళు కొత్త సినిమా విడుదల అయిన సందర్భంగా మ్యాటినీతో మొదటి ఆట ప్రారంభం అని బ్రహ్మాండంగా పబ్లిసిటీ ఇచ్చారు. సినిమా డబ్బాలు విజయవాడ నుంచి మధ్యాహ్నం రెండు గంటలకి వరంగల్ వచ్చే ఒక ప్యాసింజర్‌లో వస్తాయి. రైలు రాగానే స్టేషను నుంచి డబ్బాలు తెచ్చుకుని మ్యాటినీతో ప్రారంభిద్దామని హాలువాళ్ళ ప్లాను. అయితే అంతకు క్రితం రోజు స్టేషను మాస్టరుగారు మందీ మార్బలంతో సినిమా చూడడానికి వెళ్ళారు. సినిమా మేనేజర్ నలుగురుని మాత్రమే ఫ్రీగా వదుల్తాను, మిగతావాళ్ళు టిక్కెట్లు తీసుకోవాలి అన్నారు. గత్యంతరంలేక టిక్కెట్లు కొనుక్కొని సినిమా చూశారు. ప్యాసింజరు రాగానే సినిమా హాలు మేనేజరు ఫిల్ము డబ్బాల కోసం వచ్చారు. క్రితం రోజు జరిగిన అవమానం స్టేషను మాస్టరు మదిలో గుచ్చుకుంటున్నది. *'చిక్కావురా మిడతం బొట్టు'* అని *"ఇపుడు వీలుకాదు, ఒక గంట ఆగి రమ్మ"*న్నాడు మేనేజర్‌ని. ఇంకేముంది మేనేజర్ గుండెల్లో రైళ్ళు పరుగెత్తినయి. బుకింగ్ అయిపోయింది, జనం ఫిలిం మొదలు పెట్ట మని గోల పెడుతున్నారు. ఇంకా ఆలస్యం అయితే కుర్చీలు, బెంచీలు విరిగిపోతాయి. మేనేజరు వాసుదేవుడి అవతారం దాల్చాడు. ఇక ముందు అలాంటి పొరపాటు జరగదన్నాడు. ఎంతమందితో ఎప్పుడు వచ్చినా 'ఫ్రీ' అన్నాడు. అప్పుడు స్టేషను మాస్టరు ఫిల్ము డబ్బాలు ఇచ్చాడు. కాబట్టి నీతి ఏమిటంటే "ఎవ్రి డాగ్ హేజ్ ఇట్స్ డే".

**కె. రామారావు** *(హైదరాబాద్)*

● *'రచన'*పత్రికకు చందా 3 సంవత్సరాలకు కట్టి, *'రచన'*ను ఇంటికి తెప్పించుకున్న తరు వాత నుండి ప్రతినెల హృదయానికి హత్తుకునే శైలిలో కథలు, కవితలు అందించుతూ ఆనం దాన్ని పంచిపెడుతోంది *'రచన'*. మా వారు ఒక busy GM to a ceremic factory. కానీ, *'రచన'*ను మాత్రం తప్పనిసరిగా చదివి ఆనందిస్తారు. ఎంతో ఉన్నత సాహిత్య విలువలుకల కథలను చదివి, నన్ను నా టేస్ట్‌ను మెచ్చుకుంటారు. Credit really goes to *'రచన'*.



*'రాచకొండ రచనా పురస్కారం' శ్రీ కాళీపట్నం రామారావుగారి నుంచి అందుకుంటున్న డా. కేశవరెడ్డి. ఆన్ లుకర్స్ : 'రచన' శాయి, కవనశర్మ.*

మా తమ్ముడు అమెరికాలో గత 6 సంవత్సరాలుగా ఉంటున్నాడు. వాడికి *'రచన'* పంపే ప్రయత్నం చాలాసార్లు చేసినా, AIR Mail $54. బాగ ఖరీదుగ అనిపించింది. Too Costly a gift అని నన్ను నేను సర్దిచెప్పుకున్నాను.

చీకటికి అందరూ భయపడే వాళ్ళేగాని చీకటిని పిటీ చేస్తూ *'శ్రీవిభ'* గారి కవిత డిసెంబర్, 2001 సంచికలో (పేజీ. 19) అచ్చయి, మమ్ము చీకటిని పిటీ చేసే స్థితికి తీసుకువచ్చింది. అలాగే *'ఖాళీ చేసిన ఊరు'* - బాల్యం గురించిన కవిత *'అనపర్తి సీతా రాము'* గారిది - నిజంగా బాల్యాన్ని గుర్తుచేసి, emotionalise చేసేసింది. ముఖ్యంగా ఇప్పటి నుండి మా పిల్లలకు వారి బాల్యం ఒక మధుర ఘట్టంఅనీ, అది మరలి రాదని చెపుతూ ఉంటాను. వారు చేసే ప్రతి పనినీ భూతద్దంలో చూడకుండ "let them (us also) enjoy their innocence" అనే భావం కలిగింది. ఈ కవిత, it should be stored for life. రచయితకు, *'రచన'*కు మరోసారి hats off!

మా అమ్మగారు కాకినాడ వాస్తవ్యులు. మంచి సాహిత్యం పట్ల ప్రీతిని ఆవిడే నాకు కలిగించేరు. చిన్న వయసులోనే అనేక పుస్త కాలు చదివి, అర్థం చేసుకోవడమే కాక, మాకు కథలుగా చెప్పి, మా పిల్లలందరికీ reading - habit కలుగచేసేరు. ఈనాడు మాకు ఉన్న సాహిత్యాభిలాష మా అమ్మ గారి భిక్షే. అటు వంటి తల్లికి మంచి పుస్తకమే మంచి మిత్రుడు అని మాకు బోధించిన మాతృమూర్తికి 1 సంవత్సరం *'రచన'* చందాకట్టి నూతన సంవత్సర బహుమతిగా సమర్పిస్తున్నాను. వారి కాకినాడ అడ్రస్‌కు *'రచన'* పంపమని మిమ్మల్ని కోరుచున్నాను.

**పద్మజ సిహెచ్.** *(అంకలేశ్వర్, గుజరాత్)*

● శ్రీ వాడ్రేవు పతంజలి కథా పురస్కారాల నిమిత్తం మీరు ప్రచురించిన మొదటి విడత కథలు చదివాక, యితివృత్తరీత్యా ఈ క్రింది గ్రేడింగును యివ్వటం సబబు అని నాకనిపించింది.

1. మచ్చిక -ఎ; 2. మన వరాలు మనవరాలు -బి; 3. అత్తారింటికి దారేదీ -సి; 4. సమ్‌క్రాంతి -డి; 5. సిరియాలదేవి -ఇ;

అదలావుండగా వివినమూర్తిగారి కథ *'దళిత ధర్మం'* *'రచన'* పత్రికకే హైలైట్ అనదగ్గ కథ. ఏ పోటీలో నిలబెట్టినా ప్రథమ బహుమతిని పొందగల కథ. వివినమూర్తి గార్కి అభినందనలు. చాలా కాలం గుర్తుండిపోయే కథ.

**-మహీధర రామశాస్త్రి** *(రూర్కెలా)*




*వివినమూర్తి కథా సంపుటి 'దిశ' ఆవిష్కరణ (ఎడమనుండి కుడికి) కవన శర్మ; తుమ్మేటి రఘోత్తమరెడ్డి, వాసిరెడ్డి నవీన్; వంగూరి చిట్టెన్‌రాజు; వివినమూర్తి.*